ChimataMusic.com
Patha Patala Parnasala

# అదిగదిగో యమునా తీరం.. మాసం చైత్రం.. సంధ్యా సమయం

చిత్రం: తెల్ల గులాబీలు (1985?)

పాడినవారు: బాలు, జానకి

సంగీతం: శంకర్-గణేష్

గీత రచయిత:

---

పల్లవి:

అదిగదిగో యమునా తీరం.. మాసం చైత్రం.. సంధ్యా సమయం

అటూ ఇటూ.. పొదా ఎదా.. అంతా విరహం.. విరహం ..

మరి మరీ వేగిపోతోంది హృదయ

అయినా.. ప్రణయం మధురం .. ప్రియా ప్రియా.. జారిపోనీకు తరుణం

ChimataMusic.com
Patha Patala Parnasala

అదిగదిగో యమునా తీరం.. మాసం చైత్రం.. సంధ్యా సమయం

అటూ ఇటూ.. పొదా ఎదా.. అంతా విరహం.. విరహం..

మరి మరీ వేగిపోతోంది హృదయం

అయినా.. ప్రణయం మధురం.. ప్రియా ప్రియా.. జారిపోనీకు తరుణం

చరణం 1:

దూరాన ఏ వాడలోనా.. వేణుగానాలు రవళించసాగే

ఓఓఓ..ఓ..ఓ గానాలు వినిపించగానే.. యమున తీరాలు పులకించిపోయే

పూల పొదరిళ్ళు పడకిళ్ళు కాగా..

చిగురు పొత్తిళ్ళు తల్పాలు కాగా..

ఎన్ని కౌగిళ్ళ గుబులింతలాయే

అదిగదిగో యమునా తీరం .. మాసం చైత్రం .. సంధ్యా సమయం

అటూ ఇటూ.. పొదా ఎదా.. అంతా విరహం .. విరహం..

మరి మరీ వేగిపోతోంది హృదయం

అయినా.. ప్రణయం మధురం.. ప్రియా ప్రియా.. జారిపోనీకు తరుణం

చరణం 2:

విధిలేక పూచింది గానీ.. ముళ్ళగోరింట వగచింది ఎదలో

ఆ ఆఆ.. పూచింది ఏచోటనైనా.. పువ్వు చేరింది పూమాలనేగా

ఏ సుడిగాలితో ఓడిపోకా..

ఏ జడివానకీ రాలిపోకా..

స్వామి పాదాల చేరింది తుదకు

అదిగదిగో.. హా..ఆ..ఆ.. యమునా తీరం.. మాసం చైత్రం.. సంధ్యా సమయం

అటూ ఇటూ.. పొదా ఎదా.. అంతా విరహం.. విరహం..

మరి మరీ వేగిపోతోంది హృదయం

ChimataMusic.com
Patha Patala Parnasala

హా.. అయినా.. ప్రణయం మధురం.. ప్రియా ప్రియా.. జారిపోనీకు తరుణం